క్లుప్తంగా

ఆవిర్భావ వేడుకలకు తరలిన ఉద్యమకారులు



మండలం నుంచి వెళ్తున్న ఉద్యమకారులు

గరిడేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు మండలం నుంచి ఆదివారం పలువురు ఉద్యమకారులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో పోకల వెంకటేశ్వర్లు, బట్టిపల్లి శ్రీహరి, కారింగుల లింగయ్యగౌడ్, మచ్చ హుస్సేన్, పిడమర్తి అంజి, త్రిపురం సుధాకర్‌రెడ్డి, జనిగల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఇంజనీరింగ్ కార్యాలయం ప్రారంభం



నేరేడుచర్ల ప్లానింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల : పట్టణంలో ఇంజనీరింగ్(ప్లానింగ్) కార్యాలయాలన్ని ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ ఆలక సరిత ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, సాయి, లలిత, నాగవేణి, సులోచన, శ్రీనివాస్ తదితరులున్నారు.

'బడిబాట'ను విజయవంతం చేయాలి



బడిబాట కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ, హెచ్‌ఎం

చిలుకూరు : ప్రతిఒక్కరూ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, పాఠశాల హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం సందర్భంగా పోస్టర్‌ను, పాఠశాల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. బడిబాటలో ఇంటింటి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

మునగాల : మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిట్యాల గోపయ్య(45)అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందాడు. కాగా ఆదివారం గోపయ్య దశదినకర్మ సందర్భంగా భార్య సైదమ్మకు బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిమ్మారెడ్డి గోవిందరెడ్డి, మల్‌రెడ్డి ప్రతాపరెడ్డి, మండవ సత్యం, వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

హుజూర్‌నగర్ రూరల్ : బైక్ అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన భీమిశెట్టి గోపిగిరీష్ గ్రామంలో బైక్‌పై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి డివైడర్ గ్రిల్స్‌ను ఢీకొట్టాడు. దీంతో అతడు కిందపడడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. కాగా కుటుంబ సభ్యులు హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేట జిల్లా తరలించినట్లు తెలిపారు.

దాస్ మృతి తీరనిలోటు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన రంగస్థల కళాకారుడు పీసీబీ దాస్ మృతి తీరనిలోటని రంగస్థల కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మూరి వెంకటేశ్వర్లు, జానపద, సాంఘీక కళాకారుల ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీబీ దాస్ రంగస్థలంపై ప్రతిభ కనబరిచి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



హుజూర్‌నగర్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన



చిలుకూరు : జెండావిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తహసీల్దార్

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వి.శ్రీనివాసులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలపించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామల శివారెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనువాస్, నాయకులు జక్కుల మల్లయ్య, ఎస్‌కే సైదా, వి.కృష్ణగౌడ్, మన్సూర్‌అలీ, ఎం.కిరణ్, యోహాన్, సైదులు, సత్యనారాయణ, జాన్‌సైదా, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ కేఎల్‌ఎన్ రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు జక్కుల నాగేశ్వరరావు, అమర్‌గౌడ్, ఎం.రాంబాబు, చంద్రమౌళి, రాజారావు, అబ్దుల్ నబీ, సుందరయ్య, చెవుల కవిత, రహీమ, మల్లయ్య, నరసింహారావు, వెంకన్న, నాగరాజు, శ్రీనివాసచారి, రాము, చంటి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మలిదశ ఉద్యమకారులు, మహిళలు, నాయకులు, ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కోదాడ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ సామినేని ప్రమీల జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోదాడలోని తెలుగుదేశం కార్యాలయంలో, కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో, పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ కళాశాలలో, కోదాడ ప్రాథమిక సహకార సంఘంలో, అజాద్‌నగర్‌లోని ప్రగతి మహిళా మండలిలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య, ఎస్‌ఐ ముత్తయ్య, సాముల శివారెడ్డి, ఏఎస్‌ఐ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల : మండలలోని పలు గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు వివిధ వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు జాతీయ జెండాను ఎగరవేశారు. మండలంలోని కలకోవ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక అధికారి బాణోతు అనిల్‌కుమార్, కృష్ణానగర్‌లో ప్రత్యేక అధికారి, మండల ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ కె.రమేష్



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో..

దీనదయాళ్, తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీఓ భూపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ దేశిరెడ్డి జ్యోతి, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎంపీటీసీలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ యాతాకుల జ్యోతి, తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్, వైద్యాధికారులు విద్యాసాగర్, డాక్టర్ బి.అఖిల, డాక్టర్ ఎం.రవికుమార్, ఎంపీఓ దుర్గాప్రసాద్, ఏపీఎం రామలక్ష్మి, నడిగూడెం సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, దేవబత్తిని రమేష్‌ప్రసాద్, గుండు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో, పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో, గడ్డిపల్లి కేవీకేలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. మండల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, ఆరోగ్య కేంద్రం, సంఘమిత్ర కార్యాలయం, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ కన్నంతరెడ్డి వనజ, ఎస్‌ఐ ఈటల సైదులు, ఎంపీఓ మౌలానా, ఏపీఓ సురేష్, ఆర్‌ఐ రాము, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏపీఎం శ్రీనివాస్, కేవీకే కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, బండా నర్సిరెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, కడియం వెంకట్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ముప్పాని ఆశ జాతీయ జెండాఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరిసింగ్, తహసీల్దార్ సంఘమిత్ర, సూపరింటెండెంట్ వెంకటాచారి, డిప్యూటీ తహసీల్దార్ సూరయ్య, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ సహకార బ్యాంక్‌లో..



నడిగూడెం : జెండావిష్కరిస్తున్న ఎంపీపీ జ్యోతి

మండల పరిధిలో సిరికొండ గ్రామ ప్రాథమిక సహకార పరపతి సంఘం బ్యాంక్‌లో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా బ్యాంక్ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ అనంతరెడ్డి, డైరెక్టర్లు, రైతులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంతో పాటు పలు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు జాతీయ జెండా ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండల నాయకులు మద్ది మధుసూదన్‌రెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, ఇండ్ల వెంకటేశ్వర్లు, ముత్తయ్య, దేవ్లా, సేనారెడ్డి, పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, వైస్‌ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ ఆలక సరిత, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, తహసీల్దార్ సైదులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాయకులు ధనుంజయనాయుడు, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, కౌన్సిలర్లు బాషా, నాగయ్య, నాగవేణి, సులోచన, లలిత, సరిత, బాయి తదితరులున్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆదివారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మండల కేంద్రానికి చెందిన ఎండీ.అఫ్జల్ మనువడు రెహాన్ జాతీయ జెండాతో ప్రదర్శించిన స్కేటింగ్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రెహాన్‌ను తహసీల్దార్ హేమామాలిని, ఎస్‌ఐ అజయ్‌కుమార్, నడిగూడెం సహకార సంఘం చైర్మన్ కొల్లు రామారావు అభినందించారు.

పాలకవీడు : మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహిం



కోదాడలోని కేఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో..



గరిడేపల్లి : జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ, వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీఓ

చారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓకార్యాలయంలో ఎంపీపీ భూక్యా గోపాల్ జెండా ఆవిష్కరించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలు తమ కార్యాలయాల వద్ద జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపీడీఓ హజహర్‌అలీ, ఎంపీటీసీలు, మండల విద్యాధికారి సైదానాయక్, ఏఓ పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎస్‌ఐ పరమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామపంచాయతీలు పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగా రాథోడ్, మఠంపల్లి గ్రామ పంచాయతీలో ఎంపీఓ ఆంజనేయులు జాతీయ జెండాలు ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ సైదమ్మ, డీసీసీబీ డైరెక్టర్ కొమ్ము కరుణాసైదులు, మండల, గ్రామశాఖల బీఆర్‌ఎస్ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య, పిండిప్రోలు రామచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్‌యాదవ్, కోటానాయక్, మధు, ఏఎస్ఓ అశోక్, కార్యదర్శి మట్టయ్య, ప్రత్యేక అధికారులు తదితరులున్నారు.



నేరేడుచర్ల : వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్ తదితరులు



మఠంపల్లి : జెండాఎగురవేస్తున్న తహసీల్దార్ మంగారాథోడ్



కోదాడ : మున్సిపల్ కార్యాలయంలో పాల్గొన్న ప్రముఖులు



పాలకవీడు : ఎంపీడీఓ కార్యాలయంలో..



మోతెలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో..



చిలుకూరులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..



హుజూర్‌నగర్‌లో మువ్వన్నెల జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు



హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళి



హుజూర్‌నగర్‌రూరల్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మేళ్లచెరువు : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కొట్టె పద్మ

ఘనంగా సహస్రనామ పుష్పార్చన



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దాతలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్రనామ పుష్పార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, బాలభోగం, సేవాకాలం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, మంగళాశాసనం, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం దాతలు నాగరాజుశర్మ- లక్ష్మీదేవి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై శ్రీనివాసచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లు పంపిణీ



వృద్ధాశ్రమంలో అల్పాహారం, పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరెకంటి సత్యకిరణ్-అర్చన(లండన్) దంపతుల కుమారుడు ఆగస్త్య జన్మదినం సందర్భంగా అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ.. పందిరి ఫౌండేషన్ సహకారంతో పలువురు దాతలు తమ ఆశ్రమంలో అన్నదానం చేసేందుకు ముందుకు రావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సేకు శ్రీనువాసరావు, ఆశ్రమ సిబ్బంది వాచేపల్లి జ్యోతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శనలో ప్రథమ బహుమతి

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో మండలంలోని సిరిపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలంగాణ ఔనత్యాన్ని చాటిచెబుతూ నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో వారికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి అందుకున్నారు. ఈ బహుమతిని కలెక్టర్ వెంకట్‌రావ్ చేతుల మీదగా పొందారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ పాఠశాల హెచ్‌ఎం యలమర్తి శౌరిని, విద్యార్థులను అభినందించారు.

ఆత్మగౌరవ పోరాటాలు మొదలుపెట్టింది కమ్యూనిస్టులే



అమరుల చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో పేద ప్రజల ఆత్మగౌరవ పోరాటాలను మొదలుపెట్టింది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సీపీఐ నాయకుడు, మాజీసర్పంచ్ చింతలపూడి రాములు 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపానికి, రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమాల్లో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, ధనుంజయనాయుడు, ఎం.వెంకటేశ్వర్లు, డి.సత్యనారాయణ, జె.వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు, వై.ఉమ, పద్మ, సంపత్‌వర్మ, పిచ్చమ్మ, సుధాకర్, విద్యాకర్, కరుణాకర్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మఠంపల్లి : మండలంలో ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహసీల్దార్ మంగా రాథోడ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు తాము కొనుగోలు చేసే విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులు పొందాలన్నారు. ప్రభుత్వం గుర్తించిన అధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ముఖ్యంగా డీలర్లు విత్తనాలు అమ్మే విషయంలో రిజిస్టర్లను నిర్వహించే విధానంపై ఆమె అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఓ శ్రీనివాస్, ఎస్‌ఐ రామాంజనేయులు, ఏఈఓలు భవన్, శ్రావ్య, ఆర్‌ఐ గిరిప్రసాద్ పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న తహసీల్దార్ మంగా

మహేష్ మృతి బాధాకరం

మోతె : మండలంలోని నేరడవాయి గ్రామ మాజీ ఎంపీటీసీ పెరుగు మహేష్‌యాదవ్ మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం నేరడవాయి ఆవాస గ్రామం గొల్లగూడెంలో మహేష్ మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహేష్ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. మహేష్ ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి ఎంతో ప్రజా సేవ చేశాడన్నారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు వెంకటేశ్వరరావు, సర్వారం సొసైటీ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఝాన్సీ శంకర్, మద్ది మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కండక్టర్ వెంకన్న, బోజ్య, నరేష్ పాల్గొన్నారు.